www.jananinadam.com
RNI NO:TGTEL/25/A0870
Follow:

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక




బుధవారం 16-09 - 2026
సంపుటి : 2 సంచిక : 135
ఆసిఫాబాద్ Asifabad
హైదరాబాద్ Hyderabad
ఎడిటర్ : జాధవ్ రోహిదాష్
Editor: JADAV ROHIDAS
పేజీలు : 04
వెల: రూ.2.00
Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , www.jananinadam.com



## 22ఏ భూములసమస్య తీవ్ర రూపందాల్చింది

**: రఘునందన్ రావు**

**లక్షలాది మంది ప్రజలు రిజిస్ట్రేషన్లు కాక ఇబ్బంది పడుతు న్నారన్న రఘునందన్ రావు**
**అసెంబ్లీలో మంత్రి పొంగులేటి సమాధానం దాటవేశారని విమర్శ**
**కాంగ్రెస్ ప్రభుత్వం బురద చల్లే రాజకీయాలు చేస్తోందని మండిపాటు**

**హైదరాబాద్ 15:** తెలంగాణలో 22ఏ నిషేధిత జాబితా భూములు సమస్య తీవ్ర రూపం దాల్చిందని, దీనివల్ల లక్షలాది మంది సామాన్య ప్రజలు రిజిస్ట్రేషన్లు కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆందోళన వ్యక్తం చేశారు.

2వ పేజీలో...

# పరస్పర సున్నితత్వం పాటించాలి...

**జిన్పింగ్తో భేటీలో భారత్ ఆందోళనలు ప్రస్తావించిన ప్రధాని మోదీ**
**బ్రిక్స్ సదస్సులో చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ తో ప్రధాని మోదీ భేటీ**
**పరస్పర గౌరవం, ప్రయోజనం, సున్నితత్వం అవసరమని మోదీ స్పష్టీకరణ**
**భారత్ ఆందోళనలను జిన్పింగ్ దృష్టికి తీసుకెళ్లిన ప్రధానమంత్రి**
**శత్రువులుగా కాదు, భాగస్వాములుగా ఉండాలని నిర్ణయించు కున్నట్లు చైనా వెల్లడి**

**న్యూఢిల్లీ15:** న్యూఢిల్లీలో జరుగుతున్న 18 వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోరీ, చైనా అధ్యక్షుడు షీ జిన్ పింగ్తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఐదు దేశాలు పర స్పరం ఆందోళనలను అర్థం చేసు కుని, సున్నితత్వంలో వ్యవహ రించా ల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ ఉద్ఘాటించినట్లు భారత విదేశాంగ శాఖ (ఎంఈఏ) వెల్లడించింది. ఈ భేటీకి సంబుధించిన వివరాలను విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మంగళవారం మీడియాకు వివరించారు. "పరస్పర గౌరవం, పరస్పర ప్రయోజనం, పరస్పర సున్నితత్వం" అనే మూడు ప్రధాన సూత్రాల ప్రాతిపదికన ద్వైపాక్షిక



2వ పేజీలో...



2వ పేజీలో...

## తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్ తో ముగిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం.

సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ. అగా ఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవం ఉందని అన్నారు. మా వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో అగా ఖాన్ ఫౌండేషన్ అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది.అగా ఖాన్ ఫౌండేషన్ సహకారంతో ఇటీవలే మా శాసనమండలి భవనాన్ని పునరుద్ధరించుకున్నాం.అగా ఖాన్ ఫౌండేషన్ కుతుబ్ షాహీ టూంబ్స్‌ను పునరుద్ధరించింది.మూసీ నది పునరుజ్జీవం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణలో అగా ఖాన్ ఫౌండేషన్ సహకారాన్ని కోరుతున్నాం.ఉస్మానియా ఆసుపత్రి కోసం గోషామహల్‌లో నూతన భవనాన్ని నిర్మిస్తున్నాం.ప్రస్తుతం ఉన్న ఉస్మానియా ఆసుపత్రి భవనాన్ని వారసత్వ సంపదగా

## దేశం నుంచి ఆశించడమే కాదు..

# సేవ్ చేయండి...



2వ పేజీలో...

**జెన్ జెడ్ జెన్ ఆల్ఫాకు నిర్మల సీతారామన్**
**దేశు కోసం ఏం చేయగలరో యువత ఆలోచించాలన్న నిర్మలా సీతారామన్**
**యువత నాయకత్వం చేపట్టి దేశావికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలన్న కేంద్రమంత్రి**
**ప్రపంచ అనిశ్చితిలోనూ బారత్ 7.8 శాతం వృద్ధి సాధించిందని వ్యాఖ్య**
**తమిళనాడులో గ్లోబల్ కంపెనీలతో ఉపాధి అవకాశాలు పుష్కలమన్న మంత్రిం**

దేశం నుంచి మనం ఏం ఆశించాలనే దానికంటే, దేశానికి మనం ఏం చేయ గలమనే అంశం పైనే యువత ప్రధానంగా దృష్టి సారించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పిలుపునిచ్చారు. యువ ఈ ఆకాంక్షలను వినడానికి దేశం సిద్ధంగా ఉండని, అయితే అదే సమయంలో వారు తమ పౌర బాధ్యతలను కూడా చిత్తశుద్ధితో నిర్వర్తించాలని సూచించారు. మంగళవారం చెన్నైలోని డాక్టర్ ఎంజీఆర్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ అన్స్టిట్యూట్ 36వ స్నాతకోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసుగించారు.



2వ పేజీలో...

## తెలంగాణ విమోచన దినాన్ని ఘనంగా జరుపుకుందాం

**ఎంపి ఈటల**

**హైదరాబాద్15:** తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా పెరేడ్ గ్రౌండ్లో జరగబోయే వేడుకల ఏర్పాట్లను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గారితో కలిసి పరిశీలించి కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ – తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత.. తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా ఘనంగా జరుపుకోవాలని ఉద్యమ సమయంలో అనుకున్నామని అన్నారు.ఎవరి ఒత్తిడికి లొంగారో.. ఏ అప్పీజ్మెంట్ పాలసీనో తెలియదు కానీ ఇక్కడ వేడుకలు జరపబడలేదు. ఆనాడు హైదరాబాద్ స్టేట్ 1948 సెప్టెంబర్ 17 న విముక్తి

## మఫ్టీలో వచ్చి దాడి చేసిన వారు

# గుండాలా పోలీసులా అనేది తేలాలి

**కేటీఆర్**



**న్యూఢిల్లీ15:** సోమవారం పోలీస్స్టేషన్లో తన పీఆర్ఓ మహేష్ ముదిరాజ్, పీఏ మహేందర్ రెడ్డిపై జరిగిన దాడి ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. "తెలంగాణ కోసం ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడిన కేసీఆర్ గారి ఇంటిపై దాడి జరిగింది. ఆ దాడిని అడ్డుకునేందుకు మేము వెళ్తే పోలీస్స్టేషన్లో పెట్టి మాపై కూడా దాడికి ప్రయత్నించారు. నిన్న మళ్లీ పోలీస్స్టేషన్లోనే నా పీఆర్ఓ, పీఏపై 15 మందితో దాడి చేయడానికి ప్రభుత్వం ప్రయత్నించింది. మఫ్టీలో వచ్చి దాడి చేసిన వారు గుండాలా పోలీసులా? అనేది తేలాలి. మా వారిపై జరిగిన దాడిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరినా పోలీసులు పట్టించుకోలేదు. తెలంగాణలో పోలీస్ శాఖ కాంగ్రెస్ కార్యకర్తల కంటే ఎక్కువగా పనిచేస్తోంది. ఈ అంశంపై కోర్టులను ఆశ్రయిస్తాం. కోర్టులో న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం నిరాశ, నిస్పృహల్లో ఉంది. వెయ్యి రోజుల తర్వాత మేము అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే ప్రతిరోజూ అటెన్షన్ డైవర్షన్కు పాల్పడుతోందని ఆరోపించారు.



2వ పేజీలో...

# లండన్ కు సురేఖ

**వరంగల్ సెప్టెంబర్ 15:** మంత్రిగా చక్రం తిప్పాల్సిన కొండా సురేఖ సారీ చెప్పలేదని మంత్రి పదవి తీసేశారని తన ఇమేజ్ పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. కానీ అసలు సారీ చెప్పాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందో మాత్రం చెప్పుకోవడం లేదు. రాజకీయ ఆశయాల కోసం కుమార్తె అతిగా ఆవేశపడటంతోనే సమస్యలు వచ్చాయి. కుమార్తెకు రాజకీయం నేర్పే ప్రయత్నం చేయకపోగా తాము కూడా ఆమె బాటలోనే వెళ్లారు. ఇప్పుడు అన్నీ కోల్పోయాక.. కొన్నాళ్ల సైలెంట్‌గా ఉండాలనుకుంటున్నారు.సుస్మిత ప్రస్తుతం లండన్ వెళ్లిపోయారని తెలుస్తోంది. కొన్నాళ్ల పాటు అక్కడే ఉండాలనుకుంటున్నారు. తన వల్ల తల్లి మంత్రి పదవి పోయిందని ఆమె బాధపడుతున్నారు. ఇటీవల ఓ యూట్యూబ్ ఇంటర్వ్యూలో కన్నీరు పెట్టుకున్నారు కూడా. ఈ అంశం వల్ల ఇంకా ఎక్కువ సమస్యలు రాకూడదని కొన్నాళ్లు ఆమె



## హైదరాబాద్ రవాణా వ్యవస్థ విస్తరణకు ప్రభుత్వం సమగ్ర ప్రణాళిక

**: మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్ 15:** మంత్రి మాట్లాడుతూ నగరానికి నలువైపులా బస్ టెర్మినల్స్ ఏర్పాటు దిశగా చర్యలుగాజులరామారం, శంషాబాద్, ఎల్బీనగర్, ఘట్కేసర్ ప్రాంతాల్లో బస్ టెర్మినల్స్‌పై ప్రతిపాదనలు అంతర్‌జిల్లా, అంతర్రాష్ట్ర బస్సులను నగర శివార్లలోని టెర్మినల్స్‌కే పరిమితం చేసేలా కార్యాచరణలాస్ట్ మైల్ కనెక్టివిటీ ద్వారా మెట్రో, ఎంఎంటీఎస్, సిటీ బస్సులతో ప్రయాణికులకు అనుసంధానం.నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్, కాలుష్యాన్ని తగ్గించడమే లక్ష్యం: మంత్రి పొన్నం ప్రభాకర్.హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, వాహన కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు ప్రజలకు మెరుగైన ప్రజా రవాణా సౌకర్యాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్తోందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.హైదరాబాద్ నగరానికి నలువైపులా ఆధునిక బస్ టెర్మినల్స్ ఏర్పాటు చేసే దిశగా

## ఉద్యోగులతో పెట్టుకుంటున్నారు..

# కాంగ్రెస్ ఓటమి ఖాయం



**ఉద్యోగులతో విభేదించిన ప్రభుత్వాలు మళ్లీ అధికారంలోకి రాలేదని కవిత వ్యాఖ్య**
**కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోవడం ఖాయమని విమర్శలు**
**ఉద్యోగులు, ఉపాధ్యాయులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపణ**
**030 మండలాలకు 3 మంది పర్మినెంట్ ఎంఈవోలే ఉన్నారని విమర్శ**
**పీఆర్సీ, డీఏలపై ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపణ**

**హైదరాబాద్, సెప్టెంబర్ 15:** ఉద్యోగులు, ఉపాధ్యాయులతో పెట్టు కున్న ప్రభుత్వాలు మళ్లీ అధికారంలోకి వచ్చిన దాఖలాలు లేవని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యా యుల సమస్యలపై హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలో మంగళ వారం నిర్వ హించిన సదస్సులో ఆమె

# లండన్ కు సురేఖ

మొదటిపేజీ తరువాయి...

లండన్ వెళ్లిపోవాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది.కార్యకర్తల్లో తమకు ఉన్న పట్టు నిరూపించుకోవడమే కొండా దంపతులకు ప్రస్తుతం పెద్ద టాస్క్. రాబోయే వరంగల్ మహానగర పాలక సంస్థ కార్పొరేషన్ ఎన్నికలను వీరు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. దశాబ్దాలుగా తమ వెంట నడిచిన పాత కార్యకర్తలకు, నమ్మకస్తులైన అనుచరులకు కార్పొరేటర్ టికెట్లు ఇప్పించుకోవడమే లక్ష్యంగా ప్రణాళికలు రచిస్తున్నారు. ఒకవేళ పార్టీ పరంగా కొన్ని స్థానాల్లో సమన్వయ లోపం వచ్చినా లేదా కాంగ్రెస్ టికెట్ దక్కకపోయినా, తమ మద్దతుదారులను స్వతంత్ర అభ్యర్థులుగానైనా బరిలోకి దించి గెలిపించుకోవాలని, తద్వారా వరంగల్ నగరంలో కొండా మార్క్ ఆధిపత్యాన్ని చాటాలని భావిస్తున్నారు.మంత్రి పదవి కోల్పోవడం కొండా సురేఖను మానసికంగా కుంగదీసినప్పటికీ, రాజకీయంగా వెనక్కి తగ్గే ఆలోచనలో కొండా దంపతులు లేరు. కాంగ్రెస్ పార్టీ కన్నా.. తన. బలమే ఎక్కువ అని నిరూపించేలా వరంగల్ కార్పొరేషన్ , పరకాల స్థానాల్లో సొంత వర్గాన్ని బలోపేతం చేసుకోవడం ద్వారా హైకమాండ్‌కు తమ అవసరమైన శక్తినంతా నిరూపించుకోవాలని చూస్తున్నారు. రాజకీయంలో తాత్కాలిక వెనుకంజలు సహజమే అయినప్పటికీ, కార్యకర్తల బలంతో మళ్లీ పుంజుకుని కుమార్తెకు తిరుగులేని రాజకీయ భరోసా ఇవ్వడమే కొండా కుటుంబం ముందున్న ఏకైక లక్ష్యంగా కనిపిస్తోంది.

# ఉద్యోగులతో పెట్టుకుంటున్నారు..కాంగ్రెస్ ఓటమి ఖాయం

మొదటిపేజీ తరువాయి...

మాట్లా డారు. ఉద్యోగులు, ఉపాధ్యా యుల ను కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా ఇబ్బం దులకు గురిచేస్తోందని ఆరోపించారు. వారిని చిన్నచూపు చూస్తూ నిర్లక్ష్యం చేస్తోం రని మండిపడ్డారు. ఈసారి ఎన్నికల్లో రాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోవడం ఖాయమని వ్యాఖ్యానించారు.తాము అధికారంలోకి వస్తే ప్రభుత్వ ఉద్యోగులను రాష్ట్ర అభివృద్ధిలో కీలక భాగస్వాములుగా చూస్తామని కవిత చెప్పారు. ఉద్యోగులను గౌరవించేలా, వారు సంతోషంగా పనిచేసేలా తమ ప్రభుత్వం విధానాలు రూపొందిస్తుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉపాధ్యాయులు ఉద్యోగం కన్నా ఉద్యమానికే ప్రాధాన్యం ఇచ్చి పోరాడారని కవిత గుర్తు చేశారు. రాష్ట్రంలో 630 మండలాలకు కేవలం ఎనిమిది మంది పర్మినెంట్ మండల విద్యాధికారులు (ఎంఈవోలు) ఉండటం విద్యా వ్యవస్థపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఉచిత, నాణ్యమైన విద్య అందాలంటే బలమైన యంత్రాంగం అవసరమని అన్నారు. విద్యార్థుల వివరాలు, రిపోర్టుల పేరుతో ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తున్నారని ఆరోపించారు. ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్న పాఠశాలల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు. ఉద్యోగుల సహకారం లేకుండా ప్రభుత్వం ఏ కార్యక్రమాన్నీ సమర్థంగా అమలు



చేయలేదని కవిత అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు కూడా ఆశించిన స్థాయిలో లేదని విమర్శించారు. మైకుల ముందు ఎన్ని గొప్పలు చెప్పినా పెన్షన్లు, యూరియా, రైతులకు విద్యుత్ అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఎన్నికల ముందు పీఆర్సీ, డీఏలు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటివరకు వాటిపై స్పందించలేదని అన్నారు.

# తెలంగాణ విమోచన దినాన్ని ఘనంగా జరుపుకుందాం

మొదటిపేజీ తరువాయి...

జరిగింది. కర్ణాటక, మహారాష్ట్రలో వేడుకలు జరుపుకుంటున్నారు కానీ తెలంగాణలో మాత్రం జరగడం లేదు. కానీ ఇక్కడి ప్రభుత్వాలు రాజకీయాల కోసం, ఓట్లకోసంకక్కుర్తి పడి జాతి ఆత్మగౌరవాన్ని పణంగా పెట్టాయి. 17 సెప్టెంబర్ ను అధికారికంగా నిర్వహించాలని అనేక ఉద్యమాలు చేసిన పార్టీ భారతీయ జనతా పార్టీ. లాఠీ దెబ్బలు తిని రక్తాన్ని చిందించింది. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుతామని కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చి తెలంగాణ ఆత్మ గౌరవ బహుటాను, తెలంగాణ ప్రజల స్వతంత్ర దినోత్సవాన్ని, విముక్తి దినాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది. – ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకుందాం. తెలంగాణ ప్రజలు కూడా పెద్ద ఎత్తున హాజరై దీనిని విజయవంతం చేయాలని కోరుతున్నామని అన్నారు.

# హైదరాబాద్ రవాణా వ్యవస్థ విస్తరణకు ప్రభుత్వం సమగ్ర ప్రణాళిక

మొదటిపేజీ తరువాయి...

చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. గాజులరామారం, శంషాబాద్, ఎల్బీనగర్, ఘట్కేసర్ ప్రాంతాల్లో బస్ టెర్మినల్స్ ఏర్పాటు చేసే ప్రతిపాదనలపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు.కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రతో పాటు ఔటర్ రింగ్ రోడ్డు వైపు నుంచి హైదరాబాద్‌లోకి వచ్చే దూరప్రాంత, అంతర్‌జిల్లా, అంతర్రాష్ట్ర బస్సులను నగరంలోని అంతర్గత ప్రాంతాల్లోకి రాకుండా ఆయా దిశల్లో ఏర్పాటు చేసే టెర్మినల్స్ వరకు మాత్రమే నడిపించే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు.విమానాశ్రయం వైపు వెళ్లే బస్సులు, హైదరాబాద్‌కు వచ్చే అంతర్‌జిల్లా బస్సులు కూడా అవసరాన్ని బట్టి నిర్దేశిత టెర్మినల్స్ వద్దే నిలిపి, అక్కడి నుంచి ప్రయాణికులను నగరంలోని వివిధ ప్రాంతాలకు తరలించే విధంగా లాస్ట్ మైల్ కనెక్టివిటీని బలోపేతం చేయనున్నట్లు వెల్లడించారు.టెర్మినల్స్ నుంచి ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు సులభంగా చేరుకునేలా సిటీ ఆర్టీసీ బస్సులు, మెట్రో రైలు, ఎంఎంటీఎస్ సేవలను సమన్వయం చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. దీంతో నగరంలోకి వచ్చే ప్రయాణికులకు సౌకర్యవంతమైన, వేగవంతమైన ప్రజా రవాణా అందుబాటులోకి వస్తుందని మంత్రి పేర్కొన్నారు.హైదరాబాద్ నగరంలో ప్రైవేట్ బస్సులు ఇష్టానుసారంగా పార్కింగ్ చేయడం, రాత్రి సమయాల్లో రోడ్లపైకి పెద్ద సంఖ్యలో రావడం వల్ల ట్రాఫిక్ రద్దీతో పాటు కాలుష్యం కూడా పెరుగుతోందని మంత్రి తెలిపారు.ఈ సమస్యకు పరిష్కారంగా ప్రైవేట్ బస్సులను కూడా నిర్దేశిత బస్ టెర్మినల్స్ ద్వారా నిర్వహించే విధానంపై ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోందన్నారు. అవసరమైన నిబంధనల మేరకు యూజర్ ఛార్జీలు వసూలు చేస్తూ టెర్మినల్స్‌ను వినియోగించుకునే విధానాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు.వివిధ రాష్ట్రాలకు వెళ్లే ప్రైవేట్ బస్సులు, ఆర్టీసీ దూరప్రాంత బస్సులు నగరంలోని రద్దీ ప్రాంతాల్లోకి ప్రవేశించకుండా టెర్మినల్స్ వరకు మాత్రమే నడిపించే విధానం అమలులోకి వస్తే నగర ప్రధాన రహదారులపై ట్రాఫిక్ ఒత్తిడి గణనీయంగా తగ్గే అవకాశం ఉందన్నారు.బస్ టెర్మినల్స్ ఏర్పాటుకు అవసరమైన భూమి విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.గాజులరామారం ప్రాంతంలో సుమారు 100 ఎకరాలు, శంషాబాద్ వైపు సుమారు 150 ఎకరాల భూమిని బస్ టెర్మినల్ అవసరాలకు కేటాయించే అంశంపై ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందన్నారు.భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని టెర్మినల్స్‌ను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయడంతో పాటు, ప్రయాణికులకు వేచి ఉండే ప్రదేశాలు, పార్కింగ్, కనెక్టివిటీ తదితర సౌకర్యాలను కల్పించేలా ప్రణాళిక రూపొందించనున్నట్లు మంత్రి తెలిపారు.

# బానోత్ శంకర్ నాయక్ అధ్యక్షతనబీఆర్ఎస్ గిరిజన నాయకుల సమావేశం



**మహబూబాబాద్ 15:** మహబూబాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ గిరిజన నాయకుల సమావేశం మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ అధ్యక్షతన మహబూబాబాద్ లో జరిగింది.. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీమంత్రి సత్యవతిరాథోడ్ హాజరయ్యారు..తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలను చేయడంతోపాటు, గిరిజనులకు రిజర్వేషన్ లు పెంచిన గిరిజనబంధు కేసిఆర్ అని, ఈనెల 17న తండా తండాలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకాలు చేయాలని తీర్మానించారు.. ఈ..సమావేశంలో మహబూబాబాద్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, గిరిజన సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీకౌన్సిలర్లు, మాజీప్రజ ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ గిరిజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ మెరుపుల సరస్వతి తృతీయ వర్ధంతి

**కార్యక్రమం లో పాల్గొన్నమాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

**సిద్దిపేట15:** ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతు చేతినిండా పని, వ్యాపారం ద్వారా సంపాదించిన డబ్బు ఉన్నప్పటికీ కేవలం ప్రజాసేవ చేయాలనే గొప్ప స్ఫూర్తితోనే సరస్వతమ్మ గారు రాజకీయాల్లోకి వచ్చారు.తమ సొంత కష్టార్జితాన్ని సైతం గ్రామం కోసం, ప్రజల కోసం వెచ్చించిన ఆదర్శవంతమైన కుటుంబం వారిది.ఆమె ఎంతో ప్రేమగల మనిషి. చాలా ఓపిక, సున్నితమైన మనస్తత్వం కలిగిన వ్యక్తి, ఎవరినీ పల్లెత్తు మాట అనేవారు కాదు.ఎంతటి హోదాలో ఉన్నా మనసులో ఉన్నది ఉన్నట్టుగా, గ్రామ సమస్యల మీద అధికారులను, నాయకులను నిక్కచ్చిగా అడిగే స్వభావం ఆమెది.మన నియోజకవర్గంలోనే ప్రభుత్వ నిధులతో నిర్మించినమొట్టమొదటి ఫంక్షన్ హాల్ సరస్వతమ్మ గారి పట్టుదల, కృషితోనే మంజూరైంది.గ్రామంలో అన్ని కులాలకు కమ్యూనిటీ హాళ్లు, బూరుపల్లి డబుల్ రోడ్డు, బండ చిలపల్లి రోడ్డు, మురుగు కాల్వల నిర్మాణం కోసం నిరంతరం శ్రమించారు.పెద్దగా చదువుకోకపోయినా, 22-24 మంది ఎంపీటీసీలు ఉన్న పెద్ద మండలాన్ని రెండు పర్యాయాలు ఎంపీపీగా అత్యంత సమయస్ఫూర్తితో నడిపించారు.కేసీఆర్ తెలంగాణ ఉద్యమం



మొదలుపెట్టాక, సిద్దిపేటలో గెలిచిన మొట్టమొదటి టీఆర్ఎస్ ఎంపీపీ సరస్వతమ్మ.రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ధర్నాలు, పోరాటాల్లో కేసీఆర్ గారి వెన్నంటి నడిచారు. అందుకే కేసీఆర్ కూడా ఆమె అంటే ఎంతో ప్రేమ, గౌరవం ఉండేవి.మహారాష్ట్రలో వ్యాపారపరంగా అత్యంత ముఖ్యమైన పనులున్నా వదులుకుని, భార్యపై మరియు ఊరిపై ఉన్న ప్రేమతో నారాయణ గౌడ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.మూడవ వర్ధంతి సందర్భంగా ఊర్లోని అన్ని కులాల వారి సౌకర్యార్థం సొంత ఖర్చులతో వైకుంఠ రథాన్ని విరాళంగా ఇవ్వడం, పేదలకు చీరలు పంచడం గొప్ప విషయం మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.

# పరస్పర సున్నితత్వం పాటించాలి...

మొదటిపేజీ తరువాయి...

సంబంధాలు ముందుకు సాగాలని ప్రధాని మోదీ చైనా అధ్యక్షుడికి స్పష్టం చేశారని ఆయన తెలిపారు. భారతకు ఉన్న కీలక ఆందోళనలను కూడా ఈ సందర్భంగా ప్రధాని ప్రస్తావించినట్లు క్రైస్వాల్ పేర్కొన్నారు. మరోవైపు, ఈ సమావేశం పై చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ స్పందిస్తూ, ఇరు దేశాలు పరస్పరం శత్రువులు కాదని, భాగస్వాములుగా కొనసాగాలనే ఏకాభిప్రాయానికి వచ్చాయని తెలిపారు.ఈ భేటీలో కుదిరిన అత్యంత కీలకమైన అంశం ఇదేనని ఆయన అభివర్ణించారు. సరిహద్దుల్లో శాంతి, సుస్థిరతలను కాపాడేందుకు ఇరువురు నేతలు అంగీకరించినట్లు ఆయన వెల్లడించారు. భారత్.. చైనాకు శత్రువు కాదని, ఒక భాగస్వామి అని ప్రధాని మోదీ పేర్కొన్నట్లు చైనా మీడియా కథనాలు వెల్లడించాయి. చైనాతో తమ విధానం ఏ ఇతర దేశం ప్రభావంతోనూ ముడిపడి ఉండదని మోదీ స్పష్టం చేసినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. కాగా, 2027లో బ్రిక్స్ కూటమికి చైనా అధ్యక్షత వహించనుంది.



# దేశం నుంచి ఆశించడమే కాదు..సేవ్ చేయండి

మొదటిపేజీ తరువాయి

“యువత నాయకత్వం బాధ్యతలు చేపట్టాలి. దేశ హితానికే ప్రథమ ప్రాధాన్యతనివ్వాలి. దేశం సురక్షితంగా, పటిష్టంగా ఉన్నప్పుడే మనకు నివసించడానికి ఒక ప్రశాంతమైన ఆవాసం ఉంటుంది. మన మాతృభూమిని ఎన్నటికీ వదులుకోకూడదు” అని నిర్మల సీతారామన్ పేర్కొన్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, మధ్యప్రాచ్యంలో నెలకొన్న అశాంతి వంటి ప్రపంచ పరిణామాలను ప్రస్తావిస్తూ, దేశ భద్రత, స్థిరత్వం యొక్క ఆవశ్యకతను ఆమె ఈ సందర్భంగా నొక్కిచెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితి నెలకొన్నప్పటికీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ స్థూల ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుకుంటూ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని ఆమె కొనియాడారు. తమిళనాడు రాష్ట్రం పారిశ్రామిక, సాంకేతిక రంగాలలో హబ్గా విరాజిల్లుతోందని, ముఖ్యంగా శ్రీ పెరంబుదూర్-ఒరగడమ్ కారిడార్ ఆటోమొబైల్, స్మార్ట్ఫోన్ల ఎగుమతుల అంతర్జాతీయ కేంద్రంగా నిలుస్తోందని తెలిపారు. కోయంబత్తూరు, మధురై వంటి నగరాల్లోని గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీలు) వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్నాయని ఆమె వివరించారు. ఉద్యోగినులను ప్రోత్సహించేందుకు వీలుగా ప్రతి జిల్లాలో వర్కింగ్ విమెన్స్ హాస్టళ్లను ఏర్పాటు చేసేందుకు బడ్జెట్లో ప్రత్యేక నిధులను కేటాయించినట్లు ఆమె గుర్తుచేశారు. ఈ సందర్భంగా ‘తిరుక్కురళ్లోని సూక్తులను ఉటంకిస్తూ పట్టభద్రులు అహంకారాన్ని వీడి వినయంతో మెలగాలని, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని ఆమె హితవు పలికారు.

# తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్ తో ముగిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం.

మొదటిపేజీ తరువాయి...

తీర్చిదిద్దాలని భావిస్తున్నాం.

మూసీ నదిని నైట్ ఎకానమీ కోసం తీర్చిదిద్దుతాం.తప్పక గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాలని ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్-ను ఆహ్వానించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నాం.100కు పైగా దేశాల ప్రతినిధులు ఈ సమ్మిట్‌కు హాజరవుతారు.2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం.30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం.నెట్-జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ ఉండబోతుంది.ఎయిర్‌పోర్టుకు 20 నిమిషాల దూరంలో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం.సింగపూర్‌కు చెందిన కంపెనీ ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తోంది.ఫ్యూచర్ సిటీలో 15 వేల ఎకరాల్లో గ్రీన్ జోన్ ఏర్పాటు చేస్తున్నాం.ఫ్యూచర్ సిటీలో అమెజాన్



లాంటి సంస్థలు ఇప్పటికే తమ కార్యకలాపాలను ప్రారంభించాయని అన్నారు.

# సూది గుచ్చకుండా చుక్క రక్తం తీయకుండా 60 సెకన్లలోనే 60 రకాల ఆరోగ్య పరీక్షలు

**గుంటూరు 15:** గుంటూరు జిల్లా మంగళగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ అత్యధునిక ఏఐ సాంకేతికత అందుబాటులోకి వచ్చింది. ఒకే ఒక్క నిమిషంలో హెల్త్ రిపోర్ట్స్ ఇచ్చే ఈ టెక్నాలజీ ఎలా పనిచేస్తుందో చూద్దాం. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆధునిక టెక్నాలజీతో వైద్యం అందించే లక్ష్యంతో కూటమి సర్కార్ అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ఏఐ సేవలను వినియోగంలోకి తీసుకొస్తోంది. రక్త నమూనాలు ఇవ్వాల్సిన అవసరం లేకుండానే వైద్య పరీక్షలు నిర్వహించే విధానం అందుబాటులోకి తెచ్చింది. గుజరాత్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల తర్వాత.. ఈ వినూత్న విధానాన్ని అమలు చేస్తున్న మూడో రాష్ట్రంగా ఏపీ నిలిచింది. మంగళగిరిలోని ఇందిరానగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అత్యాధునిక ఏరోస్ వెల్‌నెస్ ఏఐ క్లినిక్ ను అధికారులు ప్రారంభించారు. అసలు ఈ ఏఐ ఫేస్ స్కానింగ్ ఎలా పనిచేస్తుందంటే.. కెమెరా ముందు కొన్ని క్షణాలు ఉండగానే.. నాడి సంకేతాలతోపాటు ముఖంలో కనిపించే అతి సూక్ష్మమైన మార్పులను ఏఐ విశ్లేషిస్తుంది. రక్తం బొట్టు బయటకు తీయకుండానే ప్రాథమికంగా 28 రకాల పరీక్షల ఫలితాలను గుర్తిస్తుంది. ఆ తర్వాత ఐఓటీ సాంకేతికతతో అనుసంధానించి ఇంకో 32 రకాల వైద్య పరీక్షలు చేసి డిజిటల్ రూపంలో కళ్ల



ముందు ఉంచుతుంది. ఈ ప్రక్రియకు పట్టే సమయం కేవలం 60 సెకన్లు. అంటే 60 సెకన్ల వ్యవధిలోనే 60 రకాల రిపోర్టులు డిజిటల్ రూపంలో సిద్ధమవుతాయి. ఈ సరికొత్త ఏఐ క్లినిక్ ద్వారా బీపీ, మధుమేహం, గుండె జబ్బులతో పాటు పలు దీర్ఘకాలిక వ్యాధులను ప్రాథమిక దశలోనే సులభంగా పసిగట్టవచ్చు. దీని ద్వారా ప్రాణాపాయం రాకుండా ముందుగానే అలర్ట్ అయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతానికి మంగళగిరిలో పైలట్ ప్రాజెక్ట్‌గా ఈ ట్రయల్ రన్ చేపట్టారు. ఈ ప్రయోగం పూర్తి స్థాయిలో విజయవంతమైతే.. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రాజెక్ట్‌ను మరింత విస్తరించే దిశగా అధికారులు అడుగులు వేస్తున్నారు.

# 22ఏ భూముల సమస్య తీవ్ర రూపం దాల్చింది

**: రఘునందన్ రావు**

మొదటిపేజీ తరువాయి

న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో 22ఏ భూములపై స్పష్టమైన చారిత్రాత్మక నిర్ణయం వస్తుందని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలిందని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ అంశంపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కనీస సన్నాహాలు లేకుండా సభకు వచ్చి అరకొర సమాచారంతో సమాధానం దాటవేసే ప్రయత్నం చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో కోటి ఎకరాలకు పైగా భూములను అడ్డగోలుగా 22ఏ జాబితాలో చేర్చిన అధికారులపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. మంత్రి ప్రతిపాదిస్తున్నట్లు ఇప్పటివరకు తొలగించామంటున్న 47,440 ఎకరాల వివరాలు ఏ గ్రామంలో ఎక్కడున్నాయో బహిర్గతం చేయాలని, మిగిలిన భూములపై తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ హైకోర్టు సిట్టింగ్ జడ్జితో కూడిన ప్రత్యేక కమిటీని నియమించి ధరణి, భూభారతి లొసుగుల వల్ల నష్టపోయిన పేదలకు న్యాయం చేయాలని రఘునందన్ రావు కోరారు. ప్రజా సమస్యలపై నిలదీస్తే బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనంటూ రేవంత్ సర్కార్ బురదజల్లే రాజకీయాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే మొదటి కేబినెట్ సమావేశంలోనే భూ సమస్యలకు పరిష్కారం చూపుతామని ఎంపీ స్పష్టం చేశారు.

## గిరిజన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ

# పథకాల ప్రయోజనాలు అందించాలి

### జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్

**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబరు 15:** గిరిజన కుటుంబాలకు ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలను పూర్తిస్థాయిలో అందించాలని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, బెల్లంపల్లి సబ్‌కలెక్టర్ మనోజ్, జిల్లా రెవెన్యూ అధికారి మోతీరామ్, డైరెక్టర్ ఆఫ్ కమిషన్ కళ్యాణ్, ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి అంబాజీ, ఎ.పి.ఓ. వసంత్ రావు లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ ఆదివాసీ, గిరిజనుల కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి సంక్షేమ ఫలాలను లబ్ధిదారులను అందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. గిరిజన ప్రజలకు మౌలిక వసతులు, విద్య, వైద్యం, విద్యుత్, సాగునీరు, త్రాగునీరు, ఉపాధి, భద్రత తదితర సదుపాయాలు సమర్థవంతంగా అందించాలని తెలిపారు.అటవీ శాఖ పరిధిలో గిరిజనుల హక్కులు, అటవీ ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలకు అందుతున్న సౌకర్యాలు, అటవీ ఆధారిత జీవనోపాధి, గిరిజన ప్రాంతాలలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించి గిరిజనుల జీవనోపాధికి ఇబ్బందులు కలగకుండా, వారి హక్కులను పరిరక్షిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గిరిజన ప్రాంతాలలో శాంతిభద్రతల పరిస్థితి, గిరిజన ప్రజల భద్రత, వారి నుంచి వచ్చే ఫిర్యాదుల పరిష్కారం, పోలీస్ స్టేషన్లలో గిరిజనుల సమస్యలపై స్పందన, మహిళలు, బాలల రక్షణ, గిరిజనుల హక్కులకు సంబంధించిన అంశాలపై పోలీస్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గిరిజన ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీస్ శాఖ దృష్టికి తీసుకువచ్చేలా అనుకూల వాతావరణం కల్పించాలని, వారి ఫిర్యాదులను సత్వరమే స్వీకరించి చట్టపరంగా పరిష్కరించాలని తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలు, గిరిజనులపై దాడులు, వారి హక్కులకు భంగం కలిగించే ఘటనల విషయంలో పోలీస్ శాఖ తక్షణమే స్పందించాలని ఆదేశించారు. గిరిజన ఆవాసాలు, తండాలు, గిరిజన గ్రామాలకు విద్యుత్ సరఫరా పరిస్థితి, కొత్త విద్యుత్ కనెక్షన్లు, విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధి, విద్యుత్ అంతరాయాల సమస్యలు తదితర అంశాలను సమీక్షించి సౌకర్యాల మెరుగుదలకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. గిరిజన రైతులకు సాగునీటి సౌకర్యం, సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు, నీటి వనరుల వినియోగం తదితర అంశాలపై సమీక్షించి గిరిజన రైతులకు సాగునీరు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వ్యవసాయ ఆధారిత జీవనోపాధిని బలోపేతం చేయాలని సూచించారు. గిరిజన ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య సేవలు, వైద్య సిబ్బంది అందుబాటు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న వైద్య సేవలు, టీకాలు, పోషకాహారం, అత్యవసర వైద్య సేవలు తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకొని దూర ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. షెడ్యూల్డ్ తెగల విద్యార్థులకు విద్యా అవకాశాలు మెరుగుపరచాలని, వసతి సౌకర్యాలు కల్పించాలని, ఉన్నత విద్యకు ప్రోత్సాహం ప్రోత్సహించాలని, నైపుణ్యాభివృద్ధి ద్వారా గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలిపారు. గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న




సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తి స్థాయిలో అమలుపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. అర్హులైన గిరిజన లబ్ధిదారులు ప్రభుత్వ పథకాల నుంచి ఎలాంటి కారణంతోనూ దూరం కాకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విద్య, వైద్యం, విద్యుత్, త్రాగునీరు, సాగునీరు, రహదారులు, గృహ వసతి, ఉపాధి, మౌలిక వసతులు, శాంతిభద్రతలు, సామాజిక భద్రత అంశాలలో గిరిజనులకు అందుతున్న సేవలను నిరంతరం పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ప్రభుత్వం షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి కోసం రూపొందించిన పథకాలు ప్రతి అర్హత కలిగిన గిరిజన కుటుంబానికి ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, శాఖల వారీగా పరిష్కార మార్గాలను రూపొందించాలని తెలిపారు. గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసే సమయంలో స్థానిక ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతులను ప్రాధాన్యతతో పరిష్కరించాలని, శాఖల మధ్య సమన్వయం పెంచి, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. షెడ్యూల్డ్ తెగల ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా చూడటం సంబంధిత శాఖల బాధ్యత అని తెలిపారు. గిరిజనుల భూమి, జీవనోపాధి, విద్య, ఆరోగ్యం, ఉపాధి, భద్రత వంటి అంశాలలో సమస్యలు తలెత్తినప్పుడు సంబంధిత శాఖలు వేగంగా స్పందించాలని, గిరిజన ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పోలీస్, అటవీ, విద్యుత్, నీటిపారుదల, వైద్య- ఆరోగ్య, గిరిజన సంక్షేమ, రెవెన్యూ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రీసర్వే పనులు వేగవంతం చేయాలి

### అదనపు కలెక్టర్ చిత్ర

### లచ్చింపూర్ గ్రామాల్లో రీసర్వే పనుల పరిశీలన



**జననినాదం, సిరికొండ 15:** రీసర్వే పనులను వేగవంతం చేసి, భూ వివరాలను పక్కాగా నమోదు చేయాలని అదనపు కలెక్టర్ చిత్ర అధికారులను ఆదేశించారు. మండలంలోని లచ్చింపూర్ కే, లచ్చింపూర్ బీ గ్రామాల్లో మంగళవారం కొనసాగుతున్న రీసర్వే పనులను ఆమె ఆదిలాబాద్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రభాకర్‌తో కలిసి పరిశీలించారు. రీసర్వే ప్రక్రియలో భాగంగా చేపడుతున్న పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల సమక్షంలో భూముల హద్దులు, వివరాలను పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా రికార్డులు సిద్ధం చేయాలని సూచించారు. రీసర్వేలో రైతులకు ఇబ్బందులు లేకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఉపేందర్, మండల సర్వేయర్ రాథోడ్ గణేష్, గిర్దావర్లు, జీపీవోలు, సర్పంచులు విజయ్, దీపక్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## చిమ్మ చీకట్లో చింతలమానేపల్లి

# కాలనీ వాసులు...

### ప్రమాదం జరిగితే కానీ పట్టించుకోరా...



**జననినాదం,చింతలమానేపల్లి 15:** చింతలమానేపల్లి మండల కేంద్రంలోని హేట్టిగూడకు చెందిన కాలనీ వాసులకు గత నెల నుంచి వీధి దీపాలు లేక ఈ వర్షాకాలంలో తీవ్రమైన ఇబ్బంది పడుతున్నట్లు కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీవాసులు ఎన్నో మార్లు పాలకులకు ,పంచాయతీ సెక్రెటరీ మరియు గ్రామపంచాయతీ సిబ్బందికి వీధి దీపాలు పెట్టించాలని విన్నవించిన్న ఇప్పటివరకు స్పందిస్తాలేరని వాపోతున్నారు. కాలనీలో వీధి దీపాలు లేకపోవడంతో వినాయక నవరాత్రులలో భక్తులు మరియు కాలనీవాసులు చిమ్మ చీకట్లో పూజలు నిర్వహిస్తున్నట్లు కాలనీవాసులు తెలిపారు.ప్రమాదం జరిగితే కానీ పట్టించుకోరా అని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ముందే ఈ వర్షాకాలంలో వినాయక నవరాత్రుల సందర్భంగా భక్తులు పూజ లు నిర్వహించడానికి నాన్న ఇబ్బందులు పడుతూ.. ఈ చిమ్మ చీకట్లోనే ఇంటి బాట పడుతున్నారని, ఈ చీకట్లో విషపూరితమైన జీవులు సంచారించి భక్తులకు ఆటంకాలు కలిగిస్తుందని భయాందోళన కు గురి అవుతూ ఇబ్బంది పడుతున్నట్లు కాలనీవాసులు పాలకులపై , అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు... ఇప్పటికైనా పాలకులు సిబ్బంది స్పందించి వీధి దీపాలను కాలనీలో పెట్టించి భక్తులకు సుఖమయం చేయాలని వేడుకుంటున్నారు.

# టీటీసీఐ అనుబంధ యూనియన్‌లోకి సిర్పూర్(యు) ఆటో కార్మికులు

**జననినాదం, సిర్పూర్(యు)15:** మండలంలోని ఆటో కార్మికులు ట్రేడ్ యూనియన్ సెంట్రల్ ఆఫ్ ఇండియా (టీటీసీఐ) అనుబంధ తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్‌లో మంగళవారం చేరారు. ఆటో యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు జె. దళిత్ ఆధ్వర్యంలో పలువురు కార్మికులు యూనియన్‌లో చేరారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎస్సై కొమురయ్య, సర్పంచ్ ఆత్రం ఓంప్రకాశ్, టీటీసీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు జగన్‌సింగ్ మాట్లాడుతూ ఆటో కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. పెరుగుతున్న ఇంధన, నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఆటో ఛార్జీలను పెంచాలని, కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కార్మికుల సమస్యల పరిష్కారానికి సంఘటితంగా ఉద్యమించాలని పేర్కొన్నారు. అనంతరం సిర్పూర్(యు) మండల ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాజమల్లె హనుమంతు, ఉపాధ్యక్షులుగా షేక్ నైమ్, మజీద్‌ఖాన్, ప్రధాన కార్యదర్శిగా మడావి దేవుషా, సహాయ కార్యదర్శులుగా మడావి దత్తు, వేంస్రం శ్రీదేవి, ప్రహ్లాద్, ఖజానాదారుగా షేక్ కరీం, గేడం జ్యోతిరామ్, సలహాదారులుగా షేక్ రషీద్, కోవ లింగు, సర్వర్‌ఖాన్ ఎన్నికయ్యారు.



సభ్యులుగా వీడమా మోహన్, షేక్ అర్బాజ్, సీడం ప్రకాశ్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె. షకీల్, టీటీసీఐ జిల్లా ఉపాధ్యక్షులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## తెలంగాణ రక్షణ సేన భద్రాద్రి కొత్తగూడెం

# జిల్లా బాధ్యతలు చేపట్టిన సముద్రాల క్రాంతి కుమార్

**కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 15:** తెలంగాణ రక్షణ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాధ్యతలను సముద్రాల క్రాంతి కుమార్ చేపట్టారు. పార్టీ అధిష్ఠానం తనపై నమ్మకంతో జిల్లా బాధ్యతలను అప్పగించిన నేపథ్యంలో ఆయన తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా బాధ్యతలు అప్పగించినందుకు కల్వకుంట్ల కవితకు సముద్రాల క్రాంతి కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలు, పట్టణాలు, గ్రామాల్లో పార్టీ కార్యకలాపాలను విస్తరించడంతో పాటు ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రజల తరఫున పోరాటాలు నిర్వహించేందుకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. యువత, మహిళలు, కార్మికులు, రైతులు, విద్యార్థులు తదితర వర్గాలను పార్టీతో అనుసంధానం చేసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. భద్రాద్రి



కొత్తగూడెం జిల్లాలో తెలంగాణ రక్షణ సేనకు బలమైన కేడర్‌ను నిర్మించేందుకు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయంతో ముందుకు సాగుతానని సముద్రాల క్రాంతి కుమార్ స్పష్టం చేశారు. పార్టీ అధినేత కల్వకుంట్ల కవిత సూచనలు, ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ జిల్లాలో పార్టీకి ప్రజల్లో మరింత ఆదరణ తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు.

# ప్రకృతి సాగుతో అధిక దిగుబడులు

### వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్

### మందగూడలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం

**జననినాదం, తిర్యాణి 15:** ప్రకృతి వ్యవసాయంతో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మందగూడ గ్రామపంచాయతీలో మంగళవారం ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రసాయన ఎరువులు, పురుగుమందులు వినియోగించకుండా సహజ పద్ధతుల్లో పంటలు సాగు చేసే విధానాలను వివరించారు. ప్రకృతి వ్యవసాయంతో భూసారం పెంపొందడంతో పాటు రసాయన రహిత ఆహారం లభిస్తుందని తెలిపారు. రైతులు ప్రకృతి సాగు వైపు మళ్లాలని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, రైతులకు రైతు క్యాలెండర్లు, గుర్తింపు కార్డులు, చేతి సంచులు, ఇతర సామగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకుని



మందగూడను ప్రకృతి వ్యవసాయంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని సర్పంచ్ తుంరం గోపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రతినిధులు, వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గోపు' ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు

**పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి**



**కరీంనగర్ 15:** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ జిల్లా ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో మంగళవారం గణనాథునికి పోరండ్ల ప్యాక్స్ చైర్మన్ గోపు మల్లారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ప్రజలకు,పార్టీ శ్రేణులకు సూచించారు. నిష్ఠ, నియమాలతో గణనాథుడిని ఆరాధించాలని, ప్రజాజీవితంలో ఉన్న నాయకులు సామాజిక సేవా కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, నుస్తులాపూర్ ప్యాక్స్ చైర్మన్ మోరపల్లి రమణారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ చెన్నబోయిన రవి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, పొన్నాల సంపత్, గంకిడి లక్ష్మారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, పొట్ట శ్రీనివాస్, గుంటి మల్లేశం, డాక్టర్ లక్ష్మణ్, పోలు రమేశ్, రాము, రెడ్డి రాజు, పోతుగంటి శ్రీనివాస్, ఐతం వెంకన్న, మహేష్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, నందగిరి రవీంద్రచారి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రేవెల్లి రాజలింగం, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, చెప్యాల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే విద్యాసంవత్సరం అందుబాటులోకి యంగ్ ఇండియా స్కూల్

# యాదవులపల్లిలో శరవేగంగా నిర్మాణ పనులు

**-మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి :**



**కరీంనగర్ 15:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు వచ్చే విద్యాసంవత్సరం నుంచి విద్యార్థులకు అందుబాటులోకి రానున్నాయని కరీంనగర్ జిల్లా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. తిమ్మాపూర్ మండలం యాదవులపల్లిలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణ పనులను మంగళవారం ఆయన సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యాదవులపల్లిలో స్కూల్ నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. నిర్మాణ పనుల పురోగతి, అధికారుల పనితీరు సంతృప్తికరంగా ఉందని, ఇదే వేగాన్ని కొనసాగిస్తే నిర్ణీత గడువులోగా పనులు పూర్తిచేసి వచ్చే విద్యాసంవత్సరంలోనే పాఠశాలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావచ్చని పేర్కొన్నారు. ధనిక వర్గాల పిల్లలకు మాత్రమే పరిమితమైన కార్పొరేట్ స్థాయి విద్యను పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు కూడా అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు శ్రీకారం చుట్టారని చెప్పారు. 2024లో తొలి విడతలో భాగంగా మానకొండూర్ నియోజకవర్గానికి యాదవులపల్లిలో ఈ పాఠశాల మంజూరైందని తెలిపారు. సుమారు రూ.200 కోట్ల వ్యయంతో చేపడుతున్న పాఠశాల నిర్మాణ పనులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొనసాగుతున్నాయని, నిర్మాణ నాణ్యత, పనుల తీరు బాగుందని ఎమ్మెల్యే అభినందించారు. నిర్మాణ పనులను చేపడుతున్న మెగా సంస్థ ప్రతినిధులను ఆయన ప్రశంసించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనా విధానాలకు అనుగుణంగా ప్రతిష్ఠాత్మకంగా రూపుదిద్దుకుంటున్న ఈ పాఠశాలను నిర్ణీత గడువులోగా పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం స్కూల్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఎమ్మెల్యే వెంట మెగా ప్రాజెక్ట్ మేనేజర్ అమరేందర్ రెడ్డి, డివిజనల్ ఇంజినీర్ కృష్ణకుమార్, ఏఈ మీస రమేశ్, తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సర్పంచ్ గంకిడి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బండారి రమేష్ గౌడ్, ప్యాక్స్ చైర్మన్లు మోరపల్లి రమణారెడ్డి, గోపు మల్లారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ చెన్నబోయిన రవి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, పులి కృష్ణ, పొన్నాల సంపత్, చింతల లక్ష్మారెడ్డి, పొట్ట శ్రీనివాస్, బుధారపు శ్రీనివాస్, గుంటి మల్లేశం, డాక్టర్ లక్ష్మణ్, పోలు రమేశ్, రాము, రెడ్డిగాని రాజు,పోతుగంటి శ్రీనివాస్, నందగిరి రవీంద్రచారి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రేవెల్లి రాజలింగం, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, చెప్యాల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమంలో

# పాల్గొన్న జిల్లా ఎస్పీ.సునిత రెడ్డి, పోలీసు సిబ్బంది.



**వనపర్తి. 15:** ఐకమత్యం, సమన్వయంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాల. భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలు. పోలీసుశాఖ ఆధ్వర్యంలో అన్నదానంవినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలతో పాటు భక్తిశ్రద్ధలతో, ప్రశాంతమైన మరియు సురక్షిత వాతావరణంలో నిర్వహించుకొంటూ పోలీసు సిబ్బంది ఐకమత్యం, సమన్వయం, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్.మంగళవారం రోజు వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వనపర్తి జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలోని సాయుధ దళ పోలీసు కార్యాలయంలో ప్రతిష్ఠించిన మట్టి గణనాథునికి ఉత్సవాల్లో రెండవ రోజు అన్నదాన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీమతి ×సునిత రెడ్డి, ఐపీఎస్. ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారుఅనంతరం ఎస్పీ పోలీసు సిబ్బందితో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు, సిబ్బందికి అన్నప్రసాదాన్ని వడ్డించి . పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసు సిబ్బంది పరస్పరం సహకరించుకుంటూ ఐకమత్యం, సమన్వయం, అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, విధి నిర్వహణలో క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేయాలని పోలీసు శాఖ ప్రజల భద్రత కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, ప్రజలకు నమ్మకమైన పోలీసింగ్ అందించడమే పోలీసుశాఖ ప్రధాన లక్ష్యమని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, వారి సమస్యలను సానుభూతితో విని, తక్షణమే స్పందించేలా ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది పనిచేయాలని సూచించారు. జిల్లా ప్రజలందరూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో జరుపుకోవాలని ఎస్పీ కోరారు. ఉత్సవాల సందర్భంగా నిర్వాహకులు పోలీసు శాఖ సూచనలు, నిబంధనలను పాటిస్తూ శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతోనే పండుగలను మరింత ప్రశాంతంగా, ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవచ్చని, భక్తి, భద్రత, బాధ్యతతో గణేష్ నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేద్దామని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, గిరిబాబు, వనపర్తి సీఐ, సుగంధరత్నం, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు, మంజునాథ్ రెడ్డి, పర్వతాలు, సీసీఎస్ ఎస్సై, వెంకటేశ్వర్లు, డిసీఆర్బి ఎస్సై, తిరుపతి రెడ్డి, రిజర్వ్ సబ్ఇన్స్పెక్టర్లు, వినోద్, మగ్దూం బారీ, ట్రాఫిక్ ఎస్సై సురేందర్, పోలీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, గోవింద్, పోలీసు అధికారులు, సిబ్బంది, పోలీసు ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ఫాంహౌస్ వద్ద పసుపు నీటి శుద్ధి

**ఏడుగురు అరెస్టు**




**సిద్దిపేట15:** ఎర్రవల్లిలోని మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌస్ వద్ద పసుపు నీటితో శుద్ధి చేసిన అంశంపై పోలీసులు ఏడుగురిని అరెస్టు చేశారు. అందులో వరదరాజపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ప్రవీణ్ సైతం ఉన్నారు. పసుపు నీళ్లు చల్లి శుద్ధి చేయడం పట్ల దళిత సంఘాల నేతలు, కాంగ్రెస్ నాయకులు గజ్వేల్ ఏసీపీతో పాటు మర్కూక్ పోలీస్ స్టేషన్‌లోనూ 5 ఫిర్యాదులు చేశారు. దీనిపై ముమ్మర విచారణ చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించడంతో సవాలుగా తీసుకున్న పోలీసులు, సోమవారం ఏడుగురిని అరెస్టు చేశారు. సెల్ ఫోన్ సిగ్నల్స్ ట్రాకింగ్ ద్వారా...వీరంతా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలోని ఓ లాడ్జిలో ఉండగా పట్టుకున్నట్లుగా తెలుస్తోంది. వీరి ఆచూకీని సెల్ ఫోన్ సిగ్నల్స్ ట్రాకింగ్ ద్వారా కనిపెట్టినట్లు సమాచారం. లాడ్జిలో ఏడుగురు వ్యక్తులు ఉండగా, వారిలో ఒకరు తన మొబైల్ ఫోన్ ఆన్ చేయడంతోనే పోలీసులు వీరు ఉన్న ప్రాంతాన్ని గుర్తించారు. అక్కడ వీరిని అదుపులోకి తీసుకొని గజ్వేల్ కు తరలించి మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. విచారించిన న్యాయస్థానం వీరికి 14 రోజుల రిమాండ్ విధించింది. అనంతరం పోలీసులు నిందితులను అక్కడి నుంచి సిద్దిపేట జైలుకు తరలించారు. ఈ..ఘటనలో మొత్తం 9 మందికి పైగా కేసు నమోదు కాగా, వరదరాజ్‌పూర్ మాజీ సర్పంచ్ ప్రవీణ్, భాను, మల్లేశం, ఐలయ్య, ఆర్కల రాజు, అమరేందర్, కొడారి రాజులను పోలీసులు అరెస్టు చేశారు. మరో ఇద్దరు బాలముని, కనకయ్యలు దొరకాల్సి ఉంది.

## ప్రథమ పూజిత విఘ్నేశ్వరుడిని.దర్శించుకున్న మాజీ మంత్రి.

# అత్యంత భక్తిశ్రద్ధలతో పట్టణ మహా గణపతి పూజ.



**వనపర్తి 15:** వినాయక చవితి సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాలిటెక్నిక్ ముందు అత్యంత ప్రతిష్టాత్మకంగా కొలువుదీరిన మహా గణపతి పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ విఘ్నాలు తొలిగించే విఘ్నేశ్వరుడు కలియుగములో ప్రథమ పూజితుడిగా ప్రసద్ధికెక్కినారని అటువంటి గణపతి అశీషులతో ప్రజలలో భక్తిశ్రద్ధలు,ఐకమత్యం విలసిల్లాలని బాలగంగాధర్ తిలక్ వినాయక చవితికి శ్రీకారం చుట్టారు అని అన్నారు. వినాయక చవితి బ్రహ్మోత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో,శాంతియుతంగా జరుపుకొని అంతే భక్తిశ్రద్ధలతో నిమ్మజనం చేసుకోవాలని నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. సాదర ఆహ్వానం. పట్టణ మహాగణపతి కమిటీ సభ్యులు మాజీ కౌన్సిలర్ చీర్ల.చందర్ బృందం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ని సాదరంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేసి సన్మానించారు.పట్టణ మహాగణపతి కమిటీ సభ్యులు చీర్ల.చందర్ బృందం ప్రతిష్టాత్మకంగా వినాయక చవితి పండుగ నిర్వహించి మన సంస్కృతి సాంప్రదాయాలకు ఆదర్శంగా నిలిచారని అభినందించారు. లడ్డు గ్రహీతలకు సన్మానం.గత సంవత్సరం వేలం పాటలో లడ్డు దక్కించుకున్న జగదాంబ జ్యువెలరీ అధినేత సముదాన్ దంపతులను గౌరవ నిరంజన్ రెడ్డి సన్మానించి అభినందించారు. నిరంజన్ రెడ్డి వెంట వాకిటి.శ్రీధర్,నందిమల్ల. అశోక్,గంధం. పరంజ్యోతి,బీచుపల్లి యాదవ్, విష్ణు సాగర్,కౌన్సిలర్.శ్రీకర్ గౌడ్,మాజీ కౌన్సిలర్స్ ఉంగ్లం.తిరుమల్,నాగన్న యాదవ్,చిట్యాల. రాము, తోట. శ్రీను. మహా గణపతి కమిటీ సభ్యులు చీర్ల.చందర్,కృష్ణ బాబు,గట్టువెంకన్న,వెంకటేష్, కొమ్ము.శ్రీనివాస్,వాకిటి.నారాయణ,తదితరులు

# హమారా ప్రసాద్ ను అరెస్ట్ చేసి, రాజద్రోహం కేసు నమోదు చేయాలి

**- హమారా ప్రసాద్ ను రాష్ట్ర బహిష్కరణ చేయాలి**
**- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**
**- కండ్లకు గంతలు కట్టుకొని,ప్లకార్డులతో జేబీపీ నిరసన**



**కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 15:** భారత రాజ్యాంగ నిర్మాత,ప్రపంచ మేధావి అంబేద్కర్ గారి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ,అంబేద్కర్ గారి పై ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా కల్పిత నాయకుడు అని పుస్తకం రాస్తున్న హమారా ప్రసాద్ ను తక్షణమే అరెస్ట్ చేసి, రాజద్రోహం కేసు నమోదు చేసి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి బస్టాండ్ తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద కండ్లకు గంతలు కట్టుకొని ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ గత కొంత కాలంగా అంబేద్కర్ గారి పై హమారా ప్రసాద్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఆయనను అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ మతోన్మాదులు వెనుక ఉండి హమారా ప్రసాద్ తో అంబేద్కర్ కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఈ నెల 18వ తేదీన విడుదల చేస్తాను అని ప్రకటించిన కల్పిత నాయకుడు పుస్తకాన్ని ఆవిష్కరించకుండా చూడాల్సిన భాధ్యత అన్ని పార్టీలపై ఉందన్నారు. శాసనసభ సమావేశాలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో, అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగం ద్వారా పదవులలో ఉన్న,తెలంగాణ అసెంబ్లీకి సంబంధించిన ఒక్క ఎమ్మెల్యే గానీ, ఎమ్మెల్సీ గానీ ఈ అంశంపై మాట్లాడకపోవడం దారుణమన్నారు. అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం లోని ఆర్టికల్ 3 వల్లనే తెలంగాణ రాష్ట్రం సాకారమైంది, కాబట్టే ఈ రోజు తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉన్నారని మీ నాయకుడు రాహుల్ గాంధీ దేశం మొత్తం రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతుంటే రాష్ట్రంలో మాత్రం హమారా ప్రసాద్ అంబేద్కర్ ను విమర్శిస్తుంటే చర్యలు తీసుకోకపోవడం లోని ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. కాబట్టి రాజ్యాంగాన్ని గౌరవించవలసిన పదవిలో ఉన్న రేవంత్ రెడ్డి గారు ఈనెల 18వ తేదీన పుస్తక ఆవిష్కరణను నిలువరించాలని, లేదంటే తర్వాత జరిగే పరిణామాలకు రేవంత్ రెడ్డి సర్కార్ పూర్తి బాధ్యత వహించాలన్నారు. అంబేద్కర్ గారి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న హమారా ప్రసాద్ ను అరెస్ట్ చేసి, రాజ ద్రోహం కేసు నమోదు చేసి, రాష్ట్ర బహిష్కరణ చేసి రాష్ట్రంలో శాంతి, భద్రతలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్,మున్నా,కిరణ్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# తుగ్గలి మండలంలో సీజనల్ హాస్టల్స్ ప్రారంభం

## వలస కూలీల పిల్లల చదువుకు భరోసా



**తుగ్గలి15:** తుగ్గలి మండలంలోని ఎద్దులదొడ్డి,కోతికొండ గ్రామాలలో నూతనంగా ఏర్పాటు చేసిన సీజనల్ హాస్టల్స్ ను మండల విద్యాధికారులు ప్రవీణ,రమా వెంకటేశ్వర్లు,క్లస్టర్ ఇంచార్జ్ శ్రీనివాసులు,బ్రహ్మానంద రెడ్డి,మాజీ సర్పంచ్ రాముల విజయ్ లు మంగళవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలస వెళ్లే కూలీల పిల్లలు చదువుకు దూరం కాకూడదనే ప్రభుత్వం సీజనల్ హాస్టల్స్ నందు అన్ని వసతులను విద్యార్థుల కొరకు ప్రారంభించింది అని వారు తెలియజేశారు. సీజనల్ హాస్టల్ ద్వారా వలసలను అరికట్టి విద్యార్థులకు ఎటువంటి ఆటంకం జరగకూడదని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని వారు తెలియజేశారు. ఈ సీజనల్ హాస్టల్ ను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకొని విద్యాభ్యాసాన్ని కొనసాగించాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, డీలర్ అయ్యన్న,కొండారెడ్డి,పెద్దయ్య, నాగరాజు,లక్ష్మన్న,సెల్ఫీ గ్రూప్ సభ్యులు, సీఆర్పీలు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Ownedby **JADAV ROHIDAS**, and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460